# తల్లులూ-తండ్రులూ

## రుద్రాభట్ల నరసింగరావు

నానిని బడికి ముస్తాబుచేసింది ఇందిర. టంకా భద్రంగా అందిస్తూ 'ఇక దయచెయ్యండి' అన్నది.

నాని కదలక 'నా మామూలు ఏదీ?' అన్నట్టు చూశాడు.

'ఓహో! కావాలేం!' అని తెచ్చికోలు కోపంతో పలికి పిప్పరమెంట్లు తెచ్చి అతని జేబులో పెట్టింది. అరచేతులలో నాని మొగాన్ని తీసుకుని తనివితీరా ముద్దుపెట్టుకుంది.

తల్లి ముద్దులో తియ్యదనం అతను గ్రహించలేకపోయినా చప్పున ఒక పిప్పరమెంటు నోట్లో వేసుకుని ఆ లోపాన్ని భర్తీ చేసుకున్నాడు నాని. ఎగురుతూ పారిపోయాడు.

అది శ్రావణమాసం. ఉదయం ఆకాశం నిండా కాలినగుడ్డలలాగ కారుమబ్బులు అలుముకుని ఉన్నాయి. తెల్లారకట్టనుంచి విపరీతమైన జోరుతో, శబ్దంతో వీస్తోంది గాలి - పసిపిల్ల ఆర్తనాదంలాగ. ఇందిర బాల్కనీలో నిలబడి దూరమవుతున్న కొడుకుని పరికిస్తోంది. ఆమె ముంగురులు ముఖ వక్షంమీద తుమ్మెదలలాగ ఎడతెగక కదిలాడుతున్నాయి. ఆనందంతో ఆ అమృత కన్నులు, చిరునవ్వుతో పెదవులూ తళుక్కుమంటున్నాయి.

హఠాత్తుగా వినవచ్చింది ఏడుపు. అది పక్కయింట్లోనుంచే. ఏడుస్తున్నది తన వదినగారే. ఉలికిపడింది ఇందిర. హాలులోనికి వచ్చింది గబగబ మేడదిగి. అప్పటికే అక్కడికి ఆమె వదినగారి భర్త పరుగెత్తుకుని వస్తూ 'నారాయణరావు! నారాయణ్రావ్!' అని అరిచాడు.

డాక్టరు నారాయణరావు ఆసుపత్రికి తయారవుతున్నాడు. చప్పున బయటికివచ్చి 'ఏమిటి బావా?' అన్నాడు నెక్టై కట్టుకోబోతూ.

'చచ్చిపోయి. నిర్మల- ని..ర్మ..ల-' అని దుఃఖంచేత మాట్లాడలేకపోయాడు విశ్వనాథం.

'ఆఁ, నిర్మల-!' ఆదుర్దాగా ప్రశ్నించాడు నారాయణరావు.

'అబ్బబ్బ. రావోయ్. చూద్దువుగాని' అంటూ అతను వెనుదిరిగి పోయాడు.

బావ వెంటపరుగెత్తాడు డాక్టరు నెక్టైఅక్కడ పారేసి ఏదో కొంప మునిగింది అనుకుంటూ.


ఇందిర కొన్ని క్షణాలు నమ్మలేనివార్త విన్నట్టు నిలుచుంది. నిర్మల ఆమె వదినగారి పెద్ద కూతురు. పన్నెండేళ్ళ [illegible] మించిన మంచి తెలివితేటలు గల పిల్ల. నిన్న సాయంకాలందాకా [illegible] పూల మొక్క[illegible] లకు నీళ్ళుపోస్తూ [illegible] చిన్నగానవ్వు నవ్వి పోయింది. ఇంతలోనే ఏ[illegible] మొచ్చిందనుకుంటూ ఇందిర పెరటిలోనికి వెళ్ళింది.

ఆ రెండు యిళ్ళ మధ్యనున్న తలుపు తెరవబోయింది. ఒక ఏడాది కిందట వదినగారితో పోట్లాడి తనే ఆ తలుపు మూసేసింది. అది తుప్పుపట్టి గురుకుపోయింది. రావటానికి చాలా చిక్కుపెట్టింది. ఆఖరికి ఇందిరే నెగ్గింది. డాక్టరుగారి భార్య పెదవదినగారింట్లో కాలుపెట్టింది.

అక్కడ కంటబడిన దృశ్యంతో ఆమెకి విద్యుద్ఘాతం తగిలినట్టయింది. స్తంభాన్ని గట్టిగా పట్టుకుంది. రబ్బరుగుడ్డమీద మాంసపు ముద్దలాగ వున్న నిర్మలని మోసుకువెళ్ళి కారులో ఉంచారు- ఆమె తండ్రీ మేనమామలూ. కారు బయలుదేరింది.

విమలమ్మ గోలపెడుతోంది: 'పొద్దున్నే వెలుపల కూర్చున్నా వద్దన్నా పోపెట్టి దాన్ని. నా తిండిమండిపోనూ, దాన్ని తిడుతూనే వంటఎందుకు చెయ్యమన్నా నే తల్లీ? ఒచ్చావా





'అమ్మా ఇందిరా! ఇంక మనోళ్ళల మందికాదే అమ్మా, నా కూతురి పచ్చదనం చూసి ఆ గాలిదేవుడు కూడా ఓర్వలేక పోయాడే ఇందిరమ్మా. ఇక నేనెలా బతికేదే! నాకేం దారే!...'

ఇందిర నిశ్చేష్టయై వుంది.

చూడడానికి వచ్చిన నలుగురూ నాలుగు విధాలుగా ఓదార్చసాగారు.

'సర్వాలేదు విమలమ్మగారూ మీరు కొంత స్థిమిత పడండి. డాక్టరుగారు ధైర్యం చెప్పారు గదా.'

'పొద్దున్నే లేచి ఎవరి మొహం చూశానో! ఇంత బాధ కళ్ళారా చూడవలసొచ్చింది.'

'ఇదిగో విమలమ్మా. పెద్దదాన్ని నామాట విను. పిల్లకక్కడ వైద్యం జరుగుతూంటే నువ్విక్కడ కంట తడి పెట్టడం ఎంత ఓఘాయిత్యం! ఊఁ, కళ్లుతుడుచుకో,'

తనేమీ మాట్లాడలేకపోవడం ఇందిరకి బాధ కలిగించింది. దానికి తోడు ఒకావిడ గడ్డంనొక్కుకుని 'ఇలాంటి కష్టసమయంలో కూడా పట్టింపు లేవిటమ్మా ఇందిరమ్మా? కాస మీ వదినగారికి ధైర్యం చెప్పరాదుటో?' అంటూ చిత్రంగా అభినయించింది.

ఇందిర ఎదలో ముల్లు గుచ్చుకున్నట్టు అనిపించింది. 'వొ... వొదిన గారూ...' అనగలిగింది.

'ఇందిరమ్మా!' గద్గదకంఠియై అన్నది విమలమ్మ.

అమ్మలక్కలు కోరుకున్నది ఇది కాదు. తలో రకంగా మాటలు విసిరారు.

# ★ తల్లులూ - తండ్రులూ ★

మెల్లగా జారుకున్నారు.

ఇందిర వదినగారి దగ్గర మౌనంగా చతికిలబడింది. విమలమ్మ సహజంగా గుండెదిటవు కలది. అదిగాక ఇంతసేపటికి ఆమెకి నిజమైన ఊరట లభిస్తోంది—నిశ్శబ్దంగా బాధపడుతున్న ఇందిర నుంచి.

విమలమ్మ జరిగిన సంగతి చెప్పసాగింది.

'నోటో తినివున్నట్టు అంటూనే వున్నాను ఇందిరా—"పొయ్యిమీద పెట్టకే కుంపటిమీద పెట్టూ" అని, "వేగిరం అయిపోతుందమ్మా" అంటూ పొయ్యిమీదే పెట్టింది. వెర్రిపిల్ల పరికిణీతో దించింది పాలగిన్నె. పోనీ మాసుకోవద్దూ చెప్పూ! ఈ దరిద్రగొట్టుదానికి కాఫీ ఎక్కడ ఆలస్యం అయిపోతుందో అని వూ తొందరపడింది. పరికిణీ అంటుకుపోతున్నా కనుక్కోలేదు. నవ్వారుగుడువు గదా—అది ఊక్కమాలిన వంటింటికి అన్నీ కిటికీలే. భగ్గుమంటలొస్తాంటే ఎగురుతూ కేకలేసింది. మీ అన్నగారు పరుగెత్తుకువెళ్ళి బట్టలు ఊడదీయబోతే ఆ కృత్రిమపు బట్టలు ఓ పట్టాన ఊడొచ్చాయి గావే తల్లీ. ఇవాళ అన్నీ నా కన్నతల్లి మీదే పగసాధించారే ఇందిరా...' అంటూ వుంటే ఇందిర ఇక ఆపుకోలేక పోయింది ఏడుపుని.

మధ్యాహ్నం విమలమ్మా మరదలూ కలిసి ఆసుపత్రికి వెళ్ళారు. నిర్మల పెదిమలు బిగబట్టి మంచానికి అంటుకుపోయి వుంది. ఆ దృశ్యం ఇద్దరి కళ్ళలోనూ వెయ్యి సూదుల లాగ గుచ్చుకుంది.

తల్లిని చూడగానే బావురుమంటూ 'మండి పోతోందే అమ్మా వొళ్ళంతా' అన్నది నిర్మల.

'ఏం చెయ్యమన్నావే తల్లీ? ఎంతపాపం చేసుకున్నానో ఈ దౌర్భాగ్యురాలి కడుపున పుట్టడానికి! ఏ తల్లికి కనపెట్టాలో ఇంత బాధా ఈ కళ్ళతో చూడడానికి!' కూతురి తల నిమురుతూ అన్నది విమలమ్మ.

'పంతం పట్టి ఇన్నాళ్ళూ మీ యింటికి రావడం మానేసేను.' అని ఇందిర వైపు చూస్తూ 'మరేవీ అనుకోక త్తయ్యా' అన్నది.

'ఎందుకు నిర్మలా ఇప్పుడు అవన్నీ?'

'కాదత్తా వ్యవధి తక్కువ. మళ్ళా నిన్ను క్షమించమని అడగలేను.'

'ఛ! తప్పమ్మా. మీ మావయ్య వుండగా నీకేంభయం? మూడు రోజులలో కుదిర్చేయ్యరూ?'

నిర్మల ఆషాఢ మాసపు వెన్నెల లాగ నవ్వింది.

రోజూ నిర్మల తల్లి అత్త వస్తూ వెళ్తున్నా తండ్రిమాత్రం నిర్మలని చూడడానికి రాలేదు. విశ్వనాథం రాత్రింబగళ్ళు పడక గదిలో తలుపులు బిగించుకు పడుకుంటున్నాడు.

ఎనిమిది సుదీర్ఘ దినాలు గడిచాయి.

ఆ వేళ నిర్మల తండ్రికి కబురు చేసింది. రాత్రిమంచి కుంభవృష్టి కురియసాగింది. నానితో సహా అంతా వచ్చి ఆమె మంచం చుట్టూ మూగారు.

గదిలో విద్యుద్దీపం ఇటూ అటూ ఊగుతోంది.

కిటికీ రెక్కలు బద్దలయేలాగ కొట్టుకుంటున్నాయ్.

మెరుపు తీగ జోరుగాలిమీద కళ్ళెర్ర జేస్తోంది—'ఏం నాశనం చెయ్యదలచుకున్నావ్ ఇంకా?' అంటున్నట్టు. ప్రకృతి అంతా ఆపని పిల్ల అవస్థకి కంటికి కడివెడుగా ఏడుస్తున్నట్టుగా వుంది.

పిల్లలందరినీ పేరుతో పిలిచింది నిర్మల. అతిప్రయత్నంతో చేతులు జోడించి తల్లిదండ్రుల వైపూ మామయ్య వైపూ మంచు బిందువులతో నిండిన కలువరేకులలాగ వున్న కళ్ళని తిప్పసాగింది. రాళ్ళే ఆ కళ్ళని చూడగలిగితే ఆ ఆసుపత్రి యీ పాటికి కరిగిపోయివుండేది.

దగ్గరలోనే 'ఢాం' మని పిడుగుపడింది.

చేతులు జారవిడిచింది నిర్మల ఉలికిపడి. అంతే. ఆ పిల్లకి ఇక ఉలికిపాటుతోనూ భయంతోనూ శాశ్వతంగా అవసరం తీరిపోయింది.

ప్రకృతి శక్తుల ధ్వనులు తలవంచాయి ఆ గదిలోని ఏడుపుల ముందు.

నిర్మల ఇలా ఎనిమిది రోజులు నరకబాధ పడి స్వర్గం చేరుకుంది. తల్లిదండ్రుల మాట అలా వుంచుదాం. ఆమె మృతి ఇందిర కష్టాలకి నాందివంటి దయింది.

* * *

ఏదోలాగ చొక్కా వేసుకుని పుస్తకాలు పట్టుకుని తల్లి గదిదగ్గరకి వచ్చి 'అమ్మా బడికి వెళ్తున్నా' అన్నాడు నాని. 'ఊఁ వెళ్ళు' అని మాత్రం అన్నది ఇందిర పరాకుగా ఉండి. నిర్మల పోయినదగ్గర నుంచే అమ్మ ఇలా వుందని నానికి తెలుసు. కాని ఎందుకు అన్నప్రశ్నకి అతని పదేళ్ళ పసి బుర్రకి జవాబు దొరకదు.

చిన్నబోయిన ముఖంతో తండ్రిగదిని దాటబోతూ వుంటే 'నానీ!' అని పిలిచాడు నారాయణరావు. మెల్లగా తండ్రిని సమీపించాడు నాని.

'తల దువ్వుకోకుండా బడికి పోవొచ్చా బాబూ. ఇలారా.' అంటూ ఓపికగా కొడుకు తల దువ్వాడు నారాయణరావు. అది అవగానే వెళ్ళిపోబోతున్న నానిని ఆపి పిప్పరమెంట్ల డబ్బాయొకటి తెరచి అతని ముందుంచాడు—'నీకు కావలసినన్ని తీసుకో' అన్నట్టుగా.

కాని నాని తల అడ్డంగా ఊపుతూ 'ఒద్దు నాన్నా' అంటూ వెళ్ళిపోయాడు.

నారాయణరావు నిట్టూర్చాడు. ఎప్పుడూ ఇల్లుతీసి పందిర వేస్తూంటే నానిలో ఉత్సాహమంతా ఈమధ్య ఎందుకు చల్లారిపోయింది? అని ఎంతో బాధపడి స్నానానికి లేచాడు.

అప్పుడే వదినగారింటికి వెడుతున్న ఇందిర కనిపించింది అతనికి. స్నానం చేస్తున్నంతసేపూ ఆమెగురించే ఆలోచనలు.

నిర్మల పోయిందని ఇందిరకి ఇంత దుఃఖమా? కాదు. పేగుసంబంధం ఉన్న తనకే లేనిబాధ ఇందిరకి ఉంటుందా? పోనీ, నిర్మల దారుణమరణం ఆమెమనస్సుని కలచివేసిందా? కావచ్చు.

ఒకరాత్రి తను గట్టిగా అడిగితే 'ఏదో భయంగా ఉందండీ' అని మాత్రం పలికింది కన్నీళ్ళొత్తుకుంటూ.

తనకామాటలు అర్థంకాలేదు.

'భయమేమిటి ఇందిరా నీకు.' అన్నాడు తను. ఆమె బదులు పలకలేదు ఆ ప్రశ్నే రెట్టించి అడిగాడు.

చిట్టచివరకి కళ్ళొత్తుకుంటూ 'భయమో, విచారమో ఏమిటో నే చెప్పలేను. వొదినగారికి తీరని అన్యాయం చేశాము...' అంటూ వుంటే తను అడ్డుపడి ఆ సంభాషణని తుంచేశాడు.

'లేనిపోని భయాలేవీ పెట్టుకోక ఆరోగ్యం చూసుకో. ఒంటిమనిషివికూడా కాదు. పళ్ళరసం అది తీసుకుంటూ వేళ


కలాపి
టాల్కం పౌడరు



రెండు కొత్త ప్యాకింగులలో దొరుకును.
డబ్బా రు. 2-25
కార్డుబోర్డుడబ్బా రు. 1-50
కలాపి ఇండస్ట్రీస్, బొంబే -2.

పటువ శుభ్రమైన తిండితిను.' అని సలహా యిచ్చాడు తను......

ఫలహారాదికాలన్నీ ముగించుకుని టెన్నిసు రాకెట్ తీసుకున్నాడు. ఇంతలో ఇందిర తిరిగివచ్చింది.

ఆటకి బయలుదేరుతూ 'నానిని బొత్తిగా అశ్రద్ధచేసేస్తున్నావ్. నువ్వు అస్తమానం వాళ్ళింటికి వెళ్ళడం మనసు పాడుచేసుకోవడం నీవొంటికీ, వాడికీకూడా మంచిది కాదనిచెప్తే చెవినిపెటవేం ఇందిరా? ఆలోచించుకో', అని తన శూన్యతని దులిపేసుకుని నారాయణరావు వెళ్ళిపోయాడు.

భర్త చూపుకున్న శ్రద్ధ ఇందిరకి బాగానే వుంది. కాని తన సొంత అక్కయ్య అంత కష్టంలోవుంటే అతను తనకేమీ పట్టనటు ప్రవర్తించడం ఆమెకి బాధకలిగించింది. ఇంతలో ఆమెకి వదినగారి తీరు స్ఫురించింది. అంత వింతమనిషిని ఇందిర జన్మలో చూడలేదు. కూటికి కరవైనస్థితిలో పన్నెండేళ్లు అల్లారుముద్దుగా పెంచిన కన్నకూతురి దుర్మరణానంతరం ఆమె ఒక్క కన్నీటిచుక్కని రాల్చలేదు ఎప్పుడూ నవ్వుతూ ఇంటిపనులలో మునిగివుంటుంది ఆవిడ. ఆమె రాక్షసి అనుకుంది ఇందిర. దేవతకావచ్చునేమో అని ఆమెకి తోచలేదు.

రోజులు ఎద్దుబండిచక్రంలాగ దొర్లుతున్నాయి.

ఇందిరకి నానాటికి పరధ్యానం ఎక్కువవుతోంది. అయినా ఆమె పెత్తనంతో నిమిత్తంలేకుండా ఇంటిపనులని దాసదాసీలు ఏదోరీతిగా జరిపించేస్తున్నారు. ఆమె మనస్సులో ఏదో అశాంతి; ఏవో ఆలోచనలు. క్రమంగా ఇంటినే మరచిపోతోంది ఇందిర.

ఇలాగే ఆమె ఇటు కొడుకుకీ, అటు భర్తకీకూడా దూరం అవుతోంది. మునపటిలాగ నానిని చేరదీయడానికి ఆమెకి భయంగావుంది. అతని చిన్నబోయిన మొగం ఇందిర చాలసార్లు చూసింది. కాని తానేమీ చెయ్యలేనని భావించుకుంది. ఇంట్లోవున్న కాస్సేపూ వెర్రివాడిలాగ నౌకర్లమీద చిరాకుపడుతున్న భర్తని చూస్తూ ఊరుకోవడం ఆమెకి కష్టంగానేవుంది. కాని మరోలాగ చెయ్యలేకపోతోంది. ఇంత ఎందుకు? కొన్నాళ్లకిందటివరకూ తన సర్వస్వం అనుకున్న ఆయింటిలో ఉండడానికే భయంగా వుంది ఇందిరకి ఇప్పుడు.

వినాయకచవితి వచ్చింది. ఆరోజే నిర్మల పుట్టినరోజు.

ఇందిర వదినగారింట్లోనికి వెళ్లేసరికి విశ్వనాథం కుర్చీలో కూర్చుని చనిపోయేముందు తీయించిన నిర్మల ఫోటో పట్టుకు ఏదో తెగ మాట్లాడుతున్నాడు. విమలమ్మ విసుగుని సూచిస్తూ నిలబడివుంది.

"ఆఁ చూడమ్మా యిందిరా. నా వేషాలన్నీ కట్టిపెట్టుకున్నాను. ఎందుకనుకున్నావ్. గుడ్డి లోకం నన్ను లోభి అంటుంది. కాని నేను డబ్బు దాచినది లోభితనంవల్లకాదు సుమా. అదే నిజమైతే అంతడబ్బూ దాని దహనక్రియకీ దానాదులకీ ఖర్చుపెట్టేస్తానా, చెప్పు—"

విమలమ్మ కోపంగాచూస్తూ 'అబ్బ ఎందుకండీ ఇప్పుడవన్నీ నూకి?' అన్నది.

కాని విశ్వనాథం వినిపించుకోలేదు. '—అయితే మరెందుకు దాచావని అడుగుతావుకదూ. ఆఁ అదీ అలాగ అడుగు. నిర్మల ఎంత తెలివైనదో నీకు తెలుసా? ఉండు. అది రాసినపేపరు చూపిస్తాను. ఇంగ్లీషు డెబ్భయ్‌నాలుగు. సైన్సు ఎనభైపైన, తెలుగు ...' అంటూ కావడిపెట్టె తాళంకోసం వెతకసాగాడు.

'అబ్బబ్బ నన్ను కాల్చుకు తింటున్నారు చాలదుటండీ' అని విసుగుకుంది విమలమ్మ.

'పోనీండన్నగారూ. అవన్నీ మరో అప్పుడు చూస్తానులెండి' అన్నది ఇందిర.

విశ్వనాథం 'సరేలే ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే ఆడబ్బంతా దాచినది నిర్మల చదువుకోసం. నా చిట్టితల్లి అన్నంతచదువూ చెప్పిద్దామని ఆశపడాను. ఏ ఎమ్మే డిగ్రీయో రావడానికి ఉంచిన డబ్బు మంచిగంధపు చెక్కల పాలయింది. నీకిక్కడ ఏంలోటు జరిగిందని వెళ్ళిపోయావు నిర్మలా?..." అంటూ ఫోటోమీద కన్నీళ్లని విడిచాడు.

విమలమ్మ కోపం పటలేకనే కాబోలు దుర్రున లేచి వెళ్ళిపోయింది.

"ఊరుకోండన్నగారూ. మనమెంత బాధపడినా ప్రయోజనంలేదు. అన్నీ తెలిసిన మీరే ఇలాగయిపోతే ఇహ వొదినగారికి ధైర్యం చెప్పేదెవరు?' అన్నదేకాని ఇందిర వొళ్లు మండిపోయింది. వదినగారు! ఛీ ఆవిడ ఆడపులిగాని మనిషా? రాళ్ళని కరగించే ఆయన వేడికన్నీళ్లగనక ఆవిడ చలని గుండెలో పడటం తటస్థిస్తే అవి ఘనీభవించి ఊరుకుంటాయేమో!

ఆ రాత్రి ఇందిరకి నిద్ర పట్టడంలేదు. కోటలో పన్నెండుగంటలు కొట్టారు. బయట చినుకులు పడుతున్నాయి. మూడు రోజులనుండి చెదురు మదురుగా జల్లులు పడుతూనే వున్నాయి. ఎందుకో ఒకసారి కొడుకుని చూడాలనిపించింది ఇందిరకి. అతని గదిలోనికి వెళ్ళింది. నాని మంచంమీద ముడుచుకు పడుకున్నాడు. తోడుగా వంటలక్క కింద పడుక్కుంది.

ఇందిర బాధపడింది. నానిని ఇకమీద తను అశ్రద్ధ చెయ్యకూడదనుకుంది. ఎత్తుకుని తన గదిలోనికి తీసుకు వెడదామనుకుంది. వొళ్లు వెచ్చగా తగిలి భయపడింది. నుదుటిమీద చెయ్యివేసి చూసింది. మరగిపోతూవుంది. తల తడిగావుంది. వానలో తడిసి వాడు తడితలతో [illegible]డుకోవడం ఆమాతృహృదయాన్ని ఎంత క్షోభ పెట్టిందో ఆ సర్వాంతర్యామికే తెలియాలి. అమ్మ చచ్చిపోయిందనుకున్నాడా నాని? వాడు తన మీద పగసాధించే విధానం ఇదా? సాయంత్రం సూరమ్మగారు చినబాబు ఒక్క మెతుకు ముట్టలేదనిచెపితే తను వినిపించుకోలేదు. తన పరాకు మండిపోనూ!

కొడుకుని తన గదిలో పడుకోబెట్టుకుంది ఇందిర. వాడ సమానం మంచినీళ్ళడుగుతున్నాడు. మరిగిన నీళ్ళు ఇవ్వడానికి స్టౌ వెలిగించింది తల్లి.

మేడమీద పేకాట మంచి సరదాగా సాగుతోంది. ఇందిర కొంతసేపు సంకోయించి ఇక సంకోయిస్తే లాభం లేదనుకుని వెళ్ళి తలుపు చాటునుంచి భర్తని పిలిచింది.

ఎంతో పట్టుగా ఉంది ఆట. ఊర్వశిని వదలిన పురూరవుడిలాగ బయటికి వచ్చాడు. అది కొడుకు జ్వరం విషయం కాకపోతే అటువంటి సమయంలో పిలిచినందుకు ఇందిరమీద మండిపడేవాడే. అక్కడికీ కాస్త విసుగుకోకుండా ఉండలేకపోయాడు. 'కాస్త వొళ్లు వేడిగా ఉన్నంత మాత్రానికే ఇంత గాభరాపడిపోవాలా? మీ ఆడవాళ్ళతో తంటాయే ఇది.' అంటూ నానిని గబగబ పరీక్షించి మందు యిచ్చి మేడ ఎక్కాడు నారాయణరావు.

ఆడి ఆడి రెండు గంటలకి మిత్రుల నందరినీ సాగనంపి ఇందిరగదిలోనికి వచ్చాడు అతను. మరోసారి కొడుకుని చూసి ఫర్వాలేదనుకుంటూ పోయి పడుక్కున్నాడు.

ఇందిరకికూడా కునుకుపాట్లు వస్తున్నాయి. కాని ఆమె కొడుకుమంచాన్ని వదలలేకపోతోంది. వాడికి క్రమంగా ఆయాసం ఎక్కువౌతోంది. ఆమెకి అనుమానం ప్రబలుతోంది.

మూడయింది. నాని ఏదో చెప్పలేని బాధతో చుట్టుకుపోతున్నాడు. ఇందిర భర్తని లేపుదాం అనుకుంది. కాని ఇప్పుడే నిద్రపోయిన అతడిని లేపడానికి సాహసించలేకపోతోంది.

నిముష నిముషానికీ నాని అమ్మ ఆందోళనని అధికం చేస్తున్నాడు. 'అమ్మా [illegible]

(39-వ పేజీ చూడండి)

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాదు-

# ★ తల్లులూ - తండ్రులూ ★

(23-వ పేజీ తరువాయి)

టికి పద. పదవే మనింటికి—' అంటూ తెలివితప్పి మాట్లాడసాగాడు. గబుక్కున లేచివెళ్ళి భర్తని లేపింది ఇందిర.

'ఫర్వాలేదులెద్దూ. పొద్దున్న ఓ ఇంజక్షన్ చేస్తే తగ్గిపోతుందిలే,' కళ్ళు తెరవకుండానే భార్యకి ధైర్యం చెప్పి మరోవైపు ఒత్తిగిలి పడుకున్నాడు ఆ తండ్రి.

ఇందిర మరేమీ మాట్లాడక తనగదిలోనికి వచ్చింది. నాని నిద్రపోతున్నాడు. ఆమెకూడా మెల్లగా నడుం వాల్చింది. కన్ను మూతపడింది. అలా ఎంతసేపు నిద్రపోయిందో గాని పాలవాడికేక విని లేచింది బద్ధకంగా. పాలగిన్నెతో వస్తున్న వంటలక్క 'లేచారా అమ్మా. చినబాబు కెలావుంది?' అని అడిగింది.

'అలాగే వుంది. ఆయన వేగిరం లేస్తే బాగుండును?' అని లేచింది ఇందిర. వంటలక్క వెళ్ళిపోయింది.

ఇందిర టూత్ పేస్టు నొక్కుతూవుంటే నాని కలవరించసాగాడు. 'నిర్మలాదినా నువ్వివాళ స్కూలుకెళ్ళవుటకదూ? అలా అని మావయ్యగారు చెప్పారు. నేనూ మానేస్తానొదినా?' ఇందిర చెయ్యి వణకగా బ్రష్ మీద పేస్టు ఉంచటం కష్టమైంది.

నాని ముఖంమీదకి వంగి జుట్టు సవరిస్తూ 'బాబూ, నానీ, ఏమిటంటున్నావ్?' అన్నది ఆదుర్దాగా.

కళ్ళువిప్పి 'ఏంటన్నావమ్మా. ఏం లేదు కదూ!' అన్నాడు నాని.

తనని గుర్తుపట్టగలిగాడు కొడుకు. భయంలేదనుకుని స్నానాలగదికి వెళ్ళింది ఇందిర.

ఈ కాస్త జ్వరానికే ఇంత భయపడిపోతోందేమిటి తను? మరి అంత భయస్థురాలు అశ్రద్ధచెయ్యడం దేనికి? ఛ. ఇకముందు మామూలుగా ఉండితీరాలని నిశ్చయించుకుంది ఇందిర.

కాలకృత్యాలు పూర్తిచేసుకుని వచ్చి 'నానీ, లేచావా అమ్మా?' అన్నది కొడుకు ముఖంమీదకి వంగి.

నాని దానికి జవాబివ్వకుండా 'రాత్రి అయిపోయిందామ్మా? అయిపోయిందా అమ్మా రాత్రి?' అని రెండుసార్లు ప్రశ్నించాడు.

'ఆఁ తెల్లారింది నానీ.'

'అమ్మా, కాఫీ—'.

'తెస్తున్నా బాబూ.' అని వెళ్ళి కాఫీ తెచ్చి నాని నోటికి అందించింది. ఒక్క గుక్కెడుమాత్రం తాగి చేతితో గ్లాసుని నెటివేశాడు నాని.

'ఇంకొంచెం తాగునానీ.' బతిమాలింది తల్లి.

'ఒద్దమ్మా—చేదు—నాకింకేం ఒదమ్మా. గా తిరయిపోయిందమ్మా.' అంటూ తల అడ్డంగా ఊపసాగాడు నాని.

ఆ కళ్ళుమూసిన ఇందిర భయంతో వణికిపోయింది. ఒక్క ఉరుకులో భర్త గదిలోపడి అతడిని గట్టిగా కుదుపుతూ 'ఏవండీ ఏవండీ లేవండీ. నానిమావు లిక్కడలేవు. అయ్యో లేవండీ' అని అరుస్తూ వుండగానే నారాయణరావు 'ఆఁ!' అంటూ కొడుకుగదిలోనికి పరుగెత్తి 'నానీ!' అని అరచాడు.

నాని రెప్పలయితేటప్పవవిడాయి. కాని దృష్టిమాత్రం ఏ నక్షత్రంమీదనో ఉన్నటుంది.

డాకరు మాయమై ఒక్కతుణంలో తిరిగి వచ్చి కొడుకుకి ఇంజక్షన్ చేశాడు. కాని నాని చలించలేదు.

సెతస్కోపుతో నాని గుండె చూశాడు. కడుపునొక్కాడు. ఒక నిముషం ఆలోచనలోపడ్డాడు. మళ్ళా గుండెలూ నాడీ చూశాడు; మళ్ళా ఆలోచనలో పడ్డాడు.

భర్త మౌనాన్ని భరించలేకపోతోంది-ఇందిర.

మరొకసారి పరీక్షించి ఒక్కసారిగా సెతస్కోపుని విసిరిపారేసి వెర్రివాడిలాగ తూలుతూ పారిపోయాడు ఆ తండ్రి.

ఆ సెతస్కోపు టేబుల్ మీదఉన్న నాని ఫొటోని పగలగొట్టింది. లేదా ఒక మాతృ హృదయాన్నే పగలగొట్టిందేమో.

ఇందిర ఏడుపు చెవులలో గుచ్చుకోగానే వంటమనిషి పరుగెత్తుకొచ్చింది. 'అయ్యో అయ్యో ఇదేమిటమ్మా. రాత్రి పదకొండు కొట్టేదాకా నన్ను కథలు చెప్పమంటూనే వున్నాడమ్మా చినబాబు.....'

రెట్టింపు అయిన ఆ తల్లి ఏడుపులో ఆవిడ చివరి మాటలు కలసిపోయాయి. ★

[మిగతా పైవారం]

# స్నేహం

[35 వ పేజీ తరువాయి]

మన స్తత్వాలు బయటపడుంటాయి. ఇవ్వాళ ఒకటిగా వుండి, ఎంతో స్నేహంగా వున్న అమ్మాయి మరునాడు మరో అమ్మాయితో స్నేహంచేసుంది. అక్కడినుండి ఒకరిపై ఒకరు చాడీలు, లేనిపోని మాటలు చెప్పడం గొడవలు తెచ్చుకోవడం-జరుగుతుంది. ఇదంతా నేను తమాషాకి చెప్పడంలేదు. అనుభవం మీద చెప్పుతున్నాను. చిన్నతనంలోనే యిలా స్వార్థానికీ, ద్వేషానికీ తావిస్తే, ముందుముందు జీవితంలో స్త్రీ సాక్షిగా సంఘ జీవన మెలా గడపగలదు? ఇంటా బయటా స్నేహపూర్వక వాతావరణమెలా సృష్టించ గలదు?

మా హాస్టలో యిదరమ్మాయిలు (స్నేహితులు) వుండేవారు. శరీరాలు వేరయినా హృదయాలు ఒకటనేవారు. వాళ్లు అప్పుడప్పుడూ ఆదర్శ స్నేహం పై యిచ్చే లెక్చర్సుకి (ఒంటిగా-జంటగా) నేనొక శ్రోతని. అదేమిటోగాని కిలకిల నవ్వుకుంటుండేవారు. అంతలో ఏదో కీచులాడుకుని మాతిముడుచుకునో, కొన్ని సమయాల్లో ఏడుస్తూనో కూర్చునేవాళ్లు. ఒకమ్మాయికి రెండవ అమ్మాయికంటె మార్కులు ఎక్కువవస్తే, ఆ రెండో అమ్మాయి ఆరోజంతా ఏడ్చేది. "నీకంటె పాయింట్లు ఎక్కువ వ్రాశాను. పక్షపాతం కొద్దీ లెక్చరరు నాకు మార్కులు తక్కువ వేశాడు" అని సాధించేది. అనూయ స్వార్థం గూడుకట్టుకున్న వారిది స్వచ్ఛమైన పాలవంటి స్నేహమేనా? కాని, వారిని "మీరు స్నేహితులు కాదని ఎవరైనా అంటే దుంప తెంచేవారు.

కాబట్టి సహృదయత అపేక్ష స్నేహానికి ముఖ్యం. అది ఈర్ష్య, స్వార్థాలకు అతీతంగా వుంటేనే నిజమైన స్నేహం సాధ్యపడుతుంది ఆడంబరాలు. అసూయ, స్వార్థంతో హృదయాలను జయించలేము. ★


శ్రీకాఫ్
దగ్గు, ఉబ్బసములకు
దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మదరాసు-30

నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, విస్పత్తువవగైరా పోగొట్టి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు. 1-1-0

ఏ. వి. ఎ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం,
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

# తల్లులూ—తండ్రులూ

[గతవారం తరువాయి]

వారంరోజులు గడచాయి.

ఈ వారం రోజులనుండీ అల్లుడిఇంట్లోనే వుంటున్న జానకిరామయ్యకి మతిపోతున్నట్టుంది. మనుమడిమృతికన్న అతనిని ఎక్కువ కలవరపెట్టసాగినది కూతురి ప్రస్తుత స్థితి. అసలే పుత్రశోకంలో మాడి ఎండుటాకులాగ వున్న ఇందిర గుండెని నారాయణరావు నడవడిక దహించి వేస్తోంది. అసలు అతను తరచు ఇంటిపట్టున ఉండడని ఇదివరకే సూచించాను. వృత్తిధర్మాన్ని అంతకంటే ఎక్కువగా ఆటలలో తన విధినీ నిర్వర్తించడంలో అతనికున్న శ్రద్ధలో వెయ్యోవంతయినా ఇంటిపట్ల చూపిస్తే బాధలేకపోవును. బాని ఉన్నరోజులలో భర్త ప్రవర్తన ఇందిరకి కొంచెం అసంతృప్తిని కలిగించిందేమో కాని కష్టాన్ని కలిగించలేదు. అయితే ఇన్నాళ్లూ ఆమె ఏ వస్తువు చాటున భర్తని ఉంచిందో అది తొలగిపోగానే ఆమెకు భర్త స్పష్టంగా కనిపించసాగాడు. ఇప్పుడు అతను పోయిన కొడుకుకోసం గాని, ఉన్న భార్యకోసంగాని ఇంటిపట్టున నిలవకపోవడం ఇందిర సహించలేకుండా వుంది. ఇలా కూతురి మనస్సులో రెండు విధాలయిన బాధలు రేగుతూంటే జానకిరామయ్య ముసలికళ్లు చెమ్మగిల్లాయి.

ఆ ఉదయం నారాయణరావు ఏదో వ్రాస్తూవుంటే పట్టుకోగలిగాడు జానకిరామయ్య.

"ఆఁ. చూడు నాయనా. అమ్మాయిని-'

వ్రాత సాగిస్తూనే 'టైం లేదండీ ఇప్పుడు చూడడానికి' అని జవాబిచ్చాడు.

'కాదు బాబూ—'

'ఊఁ?'

'అక్కడ మనయిలు ఎంతో సందడిగా—'

'ఆ సందడిగా వుంటుంది. అయితే?'

'ఏదో నలుగురి మొహాలూ చూస్తూంటే పిల్లకి కుర్రాడిని మరచిపోవడం—'

'అహాఁ. అదంతా మంచిది కాదు.'

'అది కాదు నాయనా—'

'అవును. అన్నట్టు కుర్రాడు పోయాడు కాబట్టి మంచిదే.'

'పోనా. అంచేత ఇందిరని అక్కడికి తీసుకువెళ్తామని—అదీగాక ఈ ఏడో నెల దాటకుండా తీసుకువెళ్ళడం ఆచారం—'

'ఓ దానికేం అభ్యంతరం?' అంటూ డాక్టరు తను వ్రాసిన కాగితాన్ని నౌకరుని పిలిచి యిస్తూ 'ఈ మందులన్నీ అర్జంటుగా తెప్పించి ఉంచమన్నానని కంపౌండరుతో చెప్పు' అని లేచాడు.

ఇక సావకాశంగా మాట్లాడవచ్చుని ఆశపడిన జానకిరామయ్యకి ఆశాభంగంఅయింది. నారాయణరావు అక్కడ తన మామగారు ఉన్నారని గమనించకనే స్నానాలగదిలోనికి దారితీశాడు.

గడపదగర ఉంది ఇందిర.

'ఆయనిలా తయారయారు నాన్నా. తను నోరువిప్పరు; చెప్పినది వినిపించుకోరు. ఆయనకన్న రాయి నయం.' అని ఆవేశంగా పలికి విసవిస తనగదిలోనికిపోయి మంచాన్ని శరణుజొచ్చింది.

మరునాటి ఉదయమే ప్రయాణం. నారాయణరావుకూడా స్టేషనుకి రావడానికి నిర్ణయమైంది. ఇందిర వదినగారి దగ్గరకి వెళ్ళి నమస్కరించింది

## రుద్రాభట్ల నరసింగరావు

విమలమ్మ ప్రసన్నంగా ఉన్న ముఖంతో 'లేనిపోనివన్నీ కల్పించుకుని అనవసరంగా బాధపడకు ఇందిరా. సుఖంగా నీళ్ళాడి పనసపండులాంటి పిల్లడితో క్షేమంగా తిరిగిరా.' అని సలహా యిచ్చి దీవించింది.

ఇందిరకి అందులో మొదటి వాక్యం అర్థం కాకపోయినా తల ఊపి తిరిగి వచ్చింది.

కారులో నారాయణరావు లేడు. చిన్నబోయిన ముఖంతో తండ్రిపక్క కూలబడింది ఇందిర. ఆమెకి తన భర్త ఏమయినదీ అడగాలని లేదు. పదిగజాల దూరంలో పోతున్న నర్సుని చూసి అంతా గ్రహించుకుంది.

కారు బయలుదేరగానే తండ్రే ఉండబట్టలేక చెప్పాడు.

'మీ ఆయన వరసేమీ నాకు బోధపడడం లేదమ్మా. స్టేషన్‌కి రావాలని కూర్చున్నాడు గదా. ఇంతలో ఆ అమ్మాయి వచ్చింది. ఆవిడగారూ ఏమీ అననేలేదు. "డాక్టర్ –" అంది. అంతే! అతను ఏదో జ్ఞాపకంవచ్చినవాడిలాగ లేచి "నేను స్టేషనుకి రావడానికి వీలుపడ" దంటూ సైకిలెక్కి వెళ్ళిపోయాడు నువ్వు వచ్చేదాకా అయినా—'

'ఇహ చెప్పకు నాన్నా ఆయన సంగతి.' అని మొగం తిప్పుగుని బయటికి చూస్తూ కూర్చుంది ఇందిర.

తర్వాత తండ్రీ కూతుళ్లు మౌనముద్ర వహించారు.

రైలులో కూర్చుని ముఖాన్ని దాచుకోవడంకోసం ఏదో పత్రిక తిరగవెయ్యసాగింది ఇందిర.

రైలు కదిలింది.

ప్లాటుఫారం వెనుకకు పోతూవుంటే తన భర్తకూడా అలాగే తనకి దూరమైపోతున్నట్టు భావించుకుని తల్లడిల్లిపోయింది ఇందిర. కాని కొంచెం ఆత్మవిమర్శ చేసుకుంటే ప్లాట్‌ఫారం అక్కడే వుందనీ దూరమైపోతున్నది తనేననీ ఆమెకి తెలిసేది.

తన పుత్రశోకం భర్తమీద అసహ్యంగా పరిణమిస్తోందేమో అని అనుమానం కలగగానే ఆపాదమస్తకం వణికిపోయింది ఇందిర.

కన్నీటితెర విడినప్పుడల్లా కనిపించే పొలాలలో పశువులూ దూడలని మేపుకునే పిల్లలూ ఇందిరకి ఒక వింతైన ఆనందంతో కూడిన అసూయని కలిగించారు. జీవితంలో తొలిసారిగా డబ్బు జీవించడానికి ఉపయోగపడినట్టు జీవితానికి ఉపయోగపడదని గ్రహించుకుంది.

* * *

'ఇంకొంచెం కూర కలుపుకోరా నారాయణా?' అంటూ విమలమ్మ మరికొస్త కూర వడ్డించింది తమ్ముడికి. ఇక తినక తప్పదని నారాయణరావు గత రెండుమూడు నెలల అనుభవంలోనూ తెలుసుకున్న విషయమే గనక కిక్కురుమనకుండా నోట్లో కుక్కుకోనారంభించాడు.

ఇంతలో బయట 'డాక్టరుగారూ' అన్న కేక వినిపించింది.

విమలమ్మ వెళ్ళి తిరిగి వచ్చింది. 'ఎవడో కోటలో బంట్రోతుట. భోంచేస్తున్నాడు; ఆగమన్నాను.'

'ఎందుకొచ్చాడో అడిగావా?'

'ఆ, ఏముంటుంది. ఏదో మందుకోసం.'

'లేడికొక్క ఏదో అర్జంటు పనిమీద వొచ్చుంటాడు. కనుక్కుంటూ కొస్త.'

'అర్జంటయితే మాత్రం గతర్నరా ఏమిట్రా. వాళ్ళపిల్లకి కొంచెం వొళ్ళు వెచ్చగాఉందిట. నువ్వు తాపీగా భోంచెయ్యి ముందు.'

'సరే పెరుగు తే' అన్నాడు నారాయణరావు కూరా అన్నం వడితేస్తూ.

విమలమ్మ ఎంతో నొచ్చుకుంది. ఆ పిల్లకి

# ★ తల్లులూ - తండ్రులూ ★

ప్రాణంమీదకి వచ్చిందని తను చెప్పకుండానే గ్రహించాడు తమ్ముడు. ఇక వాడిని ఇబ్బంది పెట్టడం మంచిదికాదని పెరుగు తెచ్చి తన మానాన తను గదిలోనికి వెళ్ళిపోయింది.

కళ్లు తుడుచుకుని ఉత్తరం వ్రాయనారంభించింది.

'చిరంజీవి సౌభాగ్యవతి ఇందిరకి మీ వదినెగారు ఆశీర్వదించి వ్రాయునది. ఈ మూడు నెలలలోనూ వారానికొక కార్డు ముక్క నీకు వ్రాస్తూనే వున్నాను. కాని ఒక్కమారయినా నీవు ఇక్కడి పరిస్థితులు సవిస్తరంగా వ్రాయలేదు.

'నువ్వు మమ్మల్నిద్దరినీ తప్పుగా అర్థం చేసుకున్నావమ్మా. నా గురించి నువ్వేమనుకున్నా బాధలేదు. కాని నీ మగడి విషయంలో పొరబాటుపడితే నూరేళ్ల బతుకు పాడవుతుంది.

'నారాయణ తిండీ నిద్రా మరచిపోతున్నాడు. ఊళ్ళో ఎవరికి ఏజబ్బు చేసినా వీడు అక్కడికి పరుగెత్తవలసిందే. మునుపు ఎప్పుడూ ఆడుతూ పాడుతూ తిరిగే తమ్ముడిని తలచుకుని ఇప్పటి వీడిని చూస్తే నా కడుపు తరుగుకుపోతోంది. ఆ పెన్నిసు చేటు అల్లిక ఏనాడో తెగి మూలబడివుంది. వినాయకచవితినాడు కొన్న పేకదస్తాయే దుమ్ముకొట్టుకుపోయింది. వాటిని చూసే తీరిక అయినా లేదువాడికి. ఎవ్వరికీ తనకి కలిగిన కష్టంవంటిది కలగకూడదని ఆ వెర్రివాడి ఆశ. ఆ ఆశ ఫలించడానికి తన వొంటినే మరచి పాటుబడుతున్నాడు. నేనాడదాన్ని. మీ అన్నగారిని నిత్యం కనిపెట్టుకుని ఉండవలసినదాన్ని. నేను వాడికేం ధైర్యం చెప్పగలను చెప్పు. పోనీ ఏదో రెండుమాటలు చెపుదామనుకునేసరికి నా కడుపు శోకమే నా నోటిని పెగలనివ్వదు. పన్నెండేళ్ళు పెరిగిన చిట్టితల్లి నా కడుపులో చిచ్చుపెట్టిపోయింది. అయినా మీ అన్నగారు దుఃఖంతో మంచం ఎక్కకుండా చూసుకోవలసిన భారం నామీద ఉంది కనుకనే నేను స్వేచ్ఛగా కంట తడిపెట్టే వీలులేదు.

'ఇటువంటి పరిస్థితిలో నేనుకూడా నోరు మూసుకుని కుమిలిపోవడం తప్పితే ఏమీ చెయ్యలేకపోతున్నాను. ఆ దేవుడు చల్లగా చూసి నువ్వు అనాయాసంగా ప్రసవించి తల్లీ పిల్లా ఇక్కడికి క్షేమంగా చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను. క్రమంగా నువ్వేవాడిని సంరక్షించుకుంటూంటే చూసి ఆనందిద్దామని ఆశ........'

మరి రెండు వాక్యాలు వ్రాసి ముగిద్దామనుకుంటూండగా బయటనుంచి 'అక్కయ్యా!' అని గట్టిగా కేక వినిపించింది. విమలమ్మ ఉత్తరంతోనే గాభరాగా వీధిలోనికి వెళ్ళింది.

నారాయణరావు కారులోనుంచే చిరచిరలాడుతూ 'అనుకున్నంతా అయింది. నీవొళ్ళు మంచిదికాదని లక్షసార్లు చెప్పినా వినదీ. అనుభవించమను—' అంటూ తలాతోకా లేని వారని చెప్పసాగాడు.

ఆతృత పటలేక విమలమ్మ 'ఏమిట్రా ఏం జరిగింది?" అని అడిగింది.

'ఏముందక్కా పురుడురాక మూడు రోజులబట్టి మీ మరదలు కష్టపడుతోందిట. వెంటనే రమ్మని వాళ్ళ నాన్నగారి టెలిగ్రామిది.' అని టైము చూసుకుని 'అర రైలు వేళయిపోతోంది. పోనీవోయి స్పీడ్‌గా సేషనుకి' అన్నాడు డ్రైవరుతో.

శిలా ప్రతిమలాగ నిలుచుంది విమలమ్మ. కారు బయలుదేరుతూ వుంటే. తన చేతిలోని కాగితం జారి ఎగిరిపోతున్న సంగతికూడా గమనించలేదామె.

* * *

నారాయణరావు అత్తవారిల్లు చేరుకునేటప్పటికి చీకటిపడుతోంది. అతని వదినగారలూ అత్తగారూ గాభరాగా తిరుగుతున్నారు.



"ఇసై విరుందు"—ప్రతిశుక్రవారము రేడియో సిలోన్ 41.72 మీటర్లమీద సాయంత్రం 6-30 నుండి 6-45 వరకు విని ఆనందించండి.



"వెన్నెల సొగసంత ఏటిపాలేనటర!"

—ఫొటో కే వి. పాండురంగ విఠల్, బాపట్ల]

'ఎలావుంది?' అంటూ ఎంతివారిస్తున్నా విశిఖ బాణంలాగ దూసుకుపోయాడు నారాయణరావు పురిటిగదిలోనికి. 'ఎలావుంది??'

'ఎలావుంటే నేం?' అని మూలుగుతూ ఇందిర 'నే చచ్చినా ఎవరికిలోటు?!'

'ఇందిరా!!!'

'కాదా? ఎనిమిదేళ్లు—అబ్బా—నటింట్లో ఆడీ పాడిన కన్నకొడుకు పోతేనే మీకు చీమకుటినట్టు లేదు. ఇహ కట్టుకున్న—అమ్మో—కట్టుకున్న దానికతి ఓ లెక్కా?

ఇంకొక్క క్షణం అక్కడ ఉండలేక డాబామీదికిపోయి సిగరెట్టు వెలిగించి పచారు చేయసాగాడు.

తన ప్రవర్తన ఎటువంటి ఫలితానికి దారితీసింది! రోగుల సేవలో తను శాంతిని పొందుతున్నాడు. కాని స్త్రీయైన ఇందిర పుత్రశోకాన్ని ఎలా భరిస్తోందో ఆలోచించాడా? మానవుడిగా తనవిధి మానవసేవ కావచ్చు. వైద్యుడుగా తన ధర్మం రోగులని రక్షించడం కావచ్చు. కాని భార్యపట్ల భర్తగా తనకేమీ విధులులేవా? లేవనుకుందామంటే తన అంతరాత్మ ఒప్పుకోవడం లేదే......

ఎలాగో కాలం గడుస్తోంది. ఏ చప్పుడయినా మెట్లవేపు చూస్తున్నాడు నారాయణరావు—శుభవార్త చెవినవెయ్యడానికి ఎవరైనా వస్తున్నారేమోనని.

కృష్ణ తదియచంద్రుడో చవితిచంద్రుడో ఉదయిస్తున్నాడు. చీకటిరాణి సిగుతో మెలగా వెలరాజు బాహువులలో వాలి పరవశత్వం చెంది కరగిపోతున్నట్టుంది.

ఇంతలో వదినగారువచ్చి 'సుపుత్రుడండీ మరదిగారూ, మరేం గాభరా పడకండి!' అని నవ్వుతూ వెళ్లిపోగానే ఆనందంలో ఉక్కిరి బిక్కిరి అయాడు నారాయణరావు.

మెల్లగా దిగివచ్చి ఇందిర గదిగుమ్మం దగర నిలబడి 'ఇందిరా!' అని పిలిచాడు నారాయణరావు.

ఇప్పుడు లోపలికి రాకూడదని భర్త గ్రహించుకున్నందుకు నవ్వుకుంది ఇందిర.

'ఇందాక ఈ జ్ఞానం ఎక్కడికి పోయిందండీ?' అన్నది.

'వెలిగ్రామందిన తర్వాత మతిపోయింది ఇందిరా. వెర్రివాడి లాగయిపోయాను.'

ఇందిరకి గర్వాటూ గర్వం కలిగాయి. ఆఖరికి తనే భర్తని జయించింది!

'ఈ తెలివితక్కువ దానిమీద మీకు ఇప్పుడయినా కోపం పోయిందా?'

'అసలు కోపంరాందే. ఒకరినొకరు అర్థం చేసుకోలేకపోవడం ఒక తప్పుకాదిందిరా. బలహీనత. అది ప్రతీమనిషిలోనూ ఇంతో అంతో వుండితీరుతుంది.'

'ఊఁ? డాక్టరుగారికి సైకాలజీ కూడా వంటబట్టిందన్నమాట.' అన్నది ఇందిర నవ్వి.

నారాయణరావు కూడా నవ్వాడు.

'ఇంకో పదేళ్లు నీతో కాపరంచేస్తే అన్ని "ఆలజీ"లూ వంటబట్టేస్తాయి.'

'అలాగా?' అంటూ చిరునవ్వు చిందించింది ఇందిర.

ఉదయచంద్రుడూ, ఇందిర ముఖాలలో ఏది ఎక్కువ అందమైనదో తేల్చుకోలేక సిగరెట్టు ముట్టించాడు నారాయణరావు.

అప్పుడే పసికందు 'కేర్' మంటూ తాను కూడా ఆ పోటీలో పాల్గొంటున్నానంది. ★


## నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది. మేహము, ఏక్షాత, ఏస్పత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజిరు 1-1-0

ఏ. పి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము శరీరాన్ని గుల్లచేయడమేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నుని చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి. నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో పగుళ్లు యూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తీసికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర: 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A.P.W.)

P. O. Box No 587, Calcutta